# రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సూర్య వేములవాడ



2 లో..


# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శనివారం 03 ఫిబ్రవరి 2024 | 11పేజీలు


## విద్య, వైద్యం విషయంలో
# రాజీపడేది లేదు

- నియంత పాలనకు మొన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- సీఎంఆర్ నిధుల మంజూరు కృషి చేస్తా
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సూర్య ధర్మపురి :**
సామాన్యులకు విద్య, వైద్యం అందించే విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ పడేది లేదని వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో ప్రభుత్వ (మిగతా 2లో)

## గ్రామాల్లో ప్రత్యేక అధికారుల
# పాలన షురూ...

### - బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

**సూర్య, జమ్మికుంట రూరల్**
గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఎంపీడీవో, తహశీల్దార్, ఎంపీవో, డిటి, ఆర్ఐ, ఇంజనీర్లు, వెటర్నరీ అధికారులతో పాటు ఇతర గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ల తర్వాత గ్రామాల్లో మళ్ళీ ప్రత్యేక అధికారుల పాలన షురూ అయింది. జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మికుంట మండలంలో 20 గ్రామాలు ఉండగా ఒక్కో గ్రామానికి మండల స్థాయి అధికారులను నియమించారు. అంకుషాపూర్, కోరపల్లి గ్రామాలకు తహశీల్దార్ రజని, బిజిగిరి షరీఫ్, నాగంపేట గ్రామాలకు డిప్యూటీ తహశీల్దార్ నీలం శ్రీనివాస్, గండ్రపల్లి గ్రామానికి స్టాటికల్ అధికారి హైమావతి, జగ్గయ్యపల్లి గ్రామానికి మండల (మిగతా 2లో)



## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి
# ఎన్క్వాస్ సర్టిఫికేట్

### -అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, విభాగాల మెరుగైన నిర్వహణకు గుర్తింపు

**సూర్య వేములవాడ**
ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుండి శుక్రవారం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ అందింది కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, (మిగతా 2లో)





# జిల్లాలో వంద శాతం ట్యాక్స్ కలెక్షన్ జరగాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
జిల్లాలో వాణిజ్య, గృహ మరియు నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.జిల్లాలోని మున్సిపల్ పరిధిలో వాణిజ్య, గృహ, నీటి పన్నుల వసూళ్ల పై మున్సిపల్ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పన్ను వసూళ్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పన్నులు చెల్లింపు చేయకుండా నిర్లక్ష్యం వహించే వారికి నోటీసులు జారీ చేయాలని, జిల్లాలో ఫిబ్రవరి నాటికి 80శాతం, మార్చి చివరి నాటికి 100శాతం పన్నుల వసూళ్ళు జరగాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30సంవత్సరాలు గడిచిన వాణిజ్య దుకాణాల యాక్షన్ కు (మిగతా 2లో)

# ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలి

### - ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### - వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు
### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**
జిల్లా పరిధిలో గల ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలు (మిగతా 2లో)



# గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లు వచ్చేశారు

## - జీపీల్లో బాధ్యతలు స్వీకరణ

**సూర్య,కరీంనగర్ రూరల్**

రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం జనవరి 31న ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. స్థానిక సంస్థల ఎన్నికల వరకు పరిపాలన కుంటు పడకుండా ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. వీరు పంచాయతీ కార్యదర్శులతో కలిసి పనిచేస్తారు.కరీంనగర్ రూరల్ మండలం లోని 17 గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో ఎన్.దివ్య దర్శన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారి వివరాలు వెల్లడించారు. బహదూరా?న్‌పేట బి.రమణా రెడ్డి అసిస్టెంట్ ,ఇంజనీర్,బొమ్మకల్ పి. నవీన్‌కుమార్, తహశీల్దార్, చామన్‌పల్లి బి.రమ ణా రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్,చేగుర్తి చి.జగన్మోహన్ రెడ్డి ఎంపిఓ,చెర్లబుత్కూర్ జి.సంపత్‌కుమార్, దుబ్బపల్లి నిర్మల సూపరింటెండెంట్, దుర్శెడ్ రామకృష్ణ, ఎలాబోతారం ఎస్. మౌనిక అసి. ఇంజనీర్ (ఐ బి), ఫకీర్‌పేట జె.నళినీకాంత్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఐ బి),గోపాల్ పూర్ చి.జగన్మోహన్ రెడ్డి ఎంపిఓ, ఇరుకుల్ల ఎ.శంకర్ డి.తహశీల్దార్,జూబ్లీనగర్, ఎన్.దివ్యదర్శన్ రావు ఎంపీడీఓ, మందులపల్లి డి.సత్యం, ఎంపిఓ, మొగ్దుమ్ పూర్.డి.సత్యం ఎంపిఓ, నగునూర్ ఎన్.దివ్యదర్శన్ రావు, ఎంపీడీఓ, నల్లగుంటపల్లి రామకృష్ణ ,వి ఏ ఎస్,మండల్ ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్, తాహరకొండపూర్ కె.శ్రీనివాస్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.





**కొత్తపల్లి మండలంలో...**

ఆసిఫ్‌నగర్,సి రంజిత్ కుమార్,మండల వ్యవసాయ అధికారి, బద్దిపల్లి ఎం అనూష, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్,చింతకుంట,డి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి, ఎల్గందల్,పి. రాజేష్ ,తహశీల్దార్, కమాన్పూర్ కె సుమలత డిప్యూటీ తహశీల్దార్, ఖాజీపూర్, జి కాళిదాస్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఇరిగేషన్), మల్కాపూర్ ఏ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓ, నాగుల మల్యాల ఎన్. నవీన్ కుమార్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాధ్యతలు స్వీకరించినట్లు కొత్తపల్లి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ప్రమాదవశాత్తు రైలు నుండి కింద పడి వ్యక్తి మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గోపాల్ ఛత్రియా వయస్సు (43) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు బండి నుండి కింద పడి మృతి చెందాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఒడిశా రాష్ట్రం, బలంగీర్ జిల్లా బారుపాలి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని తెలిపారు. మృతుడు తన చిన్న కుమారుడు, కుమార్తె గ్రామస్థులతో కలిసి తురేకల స్టేషన్ లో ఏదో ట్రైన్ ఎక్కి అక్కడి నుండి రాయపూర్ కి వెళ్లి అక్కడ ట్రైన్ నెం: 03253 సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి సికింద్రాబాద్‌కు జనరల్ కోచ్‌లో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు బిజిగిరిషరీఫ్ రైల్వేస్టేషన్ కి కొంత దూరంలో కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ద్రౌపది, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు కలదు. శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ లో భద్ర పరిచారు. ఈ కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాలలో బాధ్యతలను చేపట్టిన ప్రత్యేక అధికారులు

**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 1తో గ్రామాలలో సర్పంచ్ ల పాలన ముగియడంతో శుక్రవారం గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు సంయుక్తంగా జాయింట్ చెక్ పవర్ ను కేటాయిస్తూ డిజిటల్ కీలను అందించనున్నట్లు, అలాగే ఈ జాయింట్ చెక్ పవర్ ద్వారా నిధులను విడుదల చేసి గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేసుకోవచ్చని వినికిడి. ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలలో ప్రత్యేక అధికారులు వారి వారి బాధలను చేపట్టి పాలన దిశగా అడుగులు వేశారు.



## గ్రామాల్లో మొదలైన ప్రత్యేక అధికారుల పాలన

**సూర్య, హుజురాబాద్**



గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ%శీ% ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఈ నెల 2వ తేదీ శుక్రవారం నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. హుజురాబాద్ మండలంలో 19 గ్రామాలు ఉండగా ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శుక్రవారం ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో అధికారిగా విధుల్లో చేరిపోయారు. కాగా ఒక్కొక్క అధికారికి రెండు గ్రామాలు కూడా ఇంచార్జీలుగా ప్రభుత్వం కేటాయించింది. వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డికి, ఎంపీడీవో జయశ్రీ కి, ఎంపీవో వేముల సురేందర్ కు, పంచాయతీ రాజ్ ఏఈ వంశీకృష్ణ లకు రెండు గ్రామాల చొప్పున కేటాయించింది. హుజురాబాద్ మండలంలోని బొత్తలపల్లికి పంచాయతీరాజ్ ఏఈ ఎం. వంశీ కృష్ణ, చెల్పూర్ గ్రామానికి హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్, చిన్న పాపయ్యపల్లి గ్రామానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ తిరుపతమ్మ, ధర్మరాజుపల్లి గ్రామానికి పంచాయతీ రాజ్ ఏఈ వంశీకృష్ణ, జూపాక గ్రామానికి పశు వైద్యాధికారి ఎల్. వీరేశం, కందుగుల గ్రామానికి హుజురాబాద్ ఎంపీడీవో టి. జయశ్రీ, పెద్దపాపయ్య పల్లి గ్రామానికి డిప్యూటీ తహశీల్దార్ ఏం. సమ్మయ్య, పోతిరెడ్డి పేట గ్రామానికి అసిస్టెంట్ ఇంజనీర్ కె. రమాదేవి, రాజపల్లె గ్రామానికి మండల పరిషత్ అధికారి వేముల సురేందర్, రంగాపూర్ గ్రామానికి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీల్ కుమార్ రెడ్డి, రాంపూర్ గ్రామానికి ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ కే. జీవన్ రెడ్డి, శాలపల్లి – ఇందిరానగర్ గ్రామానికి డిఈఈ కే. శ్రీనివాస్, సింగాపూర్ గ్రామానికి పశు వైద్యాధికారి పి. రవీందర్ రెడ్డి, సిర్సపల్లి గ్రామానికి మండల పరిషత్ అధికారి వేముల సురేందర్, తుమ్మనపల్లి గ్రామానికి పంచాయతీ రాజ్ ఏఈ సిహెచ్ శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రావుపల్లి గ్రామానికి మండల ప్లానింగ్ స్టాటికల్ ఆఫీసర్ కే. రాజు, కనుకులగిద్ద గ్రామానికి హార్టికల్చర్ ఆఫీసర్ ఐలయ్య లను ప్రభుత్వం నియమించింది.

## మామిడాలపల్లి సర్పంచ్ కు ఘన సన్మానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ బండ సుజాత – కిషన్ రెడ్డికి రజక సంఘం, అంబేద్కర్ యువజన సంఘం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాతో పాటు వార్డు సభ్యులందరూ భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. అలాగే గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి, చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్, మాజీ సర్పంచ్ ధర్పల్లి పోచయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ధర్పల్లి సురేష్, మురళి, శ్రీనివాస్, కుసాల కొమురయ్య, సంపత్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలోని మంచి, చెడ్డలను అవగాహన చేసుకోవాలి

**- స్నేహిత కార్యక్రమంలో బాలికలకు అవగాహన**

**సూర్య, హుజురాబాద్**



బాలికలు విద్యను అభ్యసించే సమయంలో సమాజంలో ఉన్న మంచి, చెడ్డలను అవగాహన చేసుకుని మెదలాలని డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనాలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో స్నేహిత కార్యక్రమంలో భాగంగా బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలబాలికలకు జెండర్ ఈక్వాలిటీ గురించి బోధించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో దూసుకెళు న్నారని, వారిని ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారని అన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని, బాలికలకు ఉన్నత విద్య చదివేల ప్రోత్సహించాలని చెప్పారు. పాఠశాలలలో కానీ, బాల బాలికలపై జరిగే లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ మాట్లాడుతూ బాలికలు మంచి స్పర్శ, చెడు స్పర్శలో తేడాలను గమనిం చాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే సంబంధిత హెడ్ మాస్టర్ గాని, కుటుంబ సభ్యులు గాని వెంటనే తెలియజేయాలని అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన చేసుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ వాడకం తగ్గించుకోవాలని, సెల్ ఫోన్ వాడుతున్న సమయంలో సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాలికలను ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ లలో పరిచయాలు చేసుకొని మోసం చేస్తారని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుమల, సొల్లు సారయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ తిరుమల, శ్రీదేవి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్ లో కృతజ్ఞత సభ

**సూర్య, హుజురాబాద్**

ఈనెల మూడవ తేదీ శనివారం రోజు హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు, టిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాల నుండి హాజరుకావాలని ఆయన కోరారు.

## వీణవంక గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

**- సర్పంచ్ నీల కుమారస్వామి**

**సూర్య, వీణవంక**

వీణవంక గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని సర్పంచ్ నీల కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం వీణవంక గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి గ్రామ సర్పంచ్ నీల కుమారస్వామి ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ కుమారస్వామి పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి పదానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ ప్రతి అభివృద్ధి పనులకు సహకరించారని, గ్రామంలో ప్రతి వాడకి వీధి దీపాలతో పాటు డ్రైనేజీ, సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రభాకర్, ఉప సర్పంచ్ భాను చందర్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీణాదరి పాఠశాలలో ఆశీర్వాద కార్యక్రమం

**సూర్య,చొప్పదండి**

మండల కేంద్రంలోని వీణాదరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆశీర్వాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి స్థానిక జ్ఞాన సరస్వతి ఆలయములో పూజ నిర్వహించిన



తదనంతరం తల్లిదండ్రులు వారి పిల్లల్ని రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏదైనా ముఖ్యమైన ప్రయత్నాన్ని చేపట్టే ముందు పూజ చేయడం, ఆశీర్వాదం కోరడం అనేక సంస్కృతులలో ఒక సాంప్రదాయం అని అన్నారు. విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగు తారని అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనము నుండే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలన్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మధుసూదన్, శైలజ, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.


**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



**దస్తావేజులు పోయినవి**

నేను అనగా దాసరి చంద్ర శేఖర్ S/O నర్సయ్య అనే నేను కోరుట్ల నుండి ఎకిన్‌పూర్ వెళుతుండగా మార్గమధ్యంలో నా ఇంటి యొక్క ఒరిజినల్ దస్తా వేజులు పడిపోయాయి. ఇట్టి కాగితాలు దొరికిన వారు ఇవ్వగలరు.

ఇట్లు

దాసరి చంద్రశేఖర్

కోరుట్ల 6301104956

# ఆదరిద్దాం..అండగా నిలుద్దాం

## - జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్



**సూర్య జగిత్యాల టౌన్**

వయోవృద్ధులైన తల్లిదండ్రులను ఆదరించాలని అండగా నిలవాలని , సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాన్ని,2024 డైరీ,క్యాలెండర్ల ను అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా సంక్షేమ అధికారికి ,వారి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తల్లిదండ్రులు, వయోవృద్ధులక పోషణ,సంక్షేమ చట్టం పై జిల్లా,డివిజన్,మండల,గ్రామ కేంద్రాల్లో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించే వీలుందన్నారు. గతంలో టీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా ,టీ ఉద్యోగుల జేఏసి నేతగా సేవలు అందించిన సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ పరిష్కారం కోసం కృషి చేయడం ఆదర్శనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో కార్యాలయం ప్రధాన సహాయకులు చంద్రమోహన్,ఫీల్డ్ అధికారులు కొండయ్య, తిరుపతి, ,సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,గౌరవ సలహా దారు జీ.ఆర్.దేశాయ్, ,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ,ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విట్ఠల్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం భాస్కర్,ఉపాధ్యక్షులు ఎం.డి.ఎక్బాల్, సయ్యద్ యూసుఫ్, నాయకులు వేముల దేవరాజం, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా,డివిజన్,మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు

### ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు జారీ

**సూర్య జగిత్యాల**



భవన నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ, ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాషా కు జనవరి 2 న లేఖ రాశారు. గతంలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్ ను సంవత్సర కాలంగా నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ గా ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో భవన నిర్మాణాలు చేపట్టే వారిపై అదనపు ఆర్థిక భారం పడుతుందని లేఖలో వివరించారు. ఇసుక స్టాక్ పాయింట్ ను తిరిగి ప్రారంభిస్తే, ఇసుక అక్రమ రవాణా నిలువరించడంతోపాటు, నిర్మాణ రంగానికి ప్రభుత్వపరంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని తద్వారా నిర్మాణరంగంపై పడే అదనపు ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మీ న్ భాషా జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజ రాజేశ్వర దేవాలయ పరిసరాల్లో అందుబాటులో ఉన్న ఐదు ఎకరాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మాణ రంగానికి అతిముఖ్యమైన అవసరమైన ఇసుకను ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉంచేందుకు స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు కోసం కృషి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో సర్పంచ్ ల కృషి ఎనలేనిది

**సూర్య- కోరుట్ల**



మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో సర్పంచుల కృషి ఎనలేనిదని ఎంపీపీ తోట నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు, కోఆప్షన్ సభ్యులు గత ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి ప్రజలకు సేవ చేసిన పాలక సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో వీరి కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే, కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రము నుండి అత్యధికంగా ఎంపికైనవి అంటే సర్పంచుల కృషి పట్టుదల సమర్థవంతమైన పాలన నే దీనికి కారణం అన్నారు. ప్రస్తుతం పదవీకాలం ముగిసిన మీ పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదని ఆయన అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో నర్సరీలు ,పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు నెలకొల్పడంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో మీ పాత్ర ఎనలేనిదని మీరు మరింత కాలం ప్రజాసేవలో ఉండాలని ఆశిస్తున్నట్లు ఎంపీపీ తోట నారాయణ అన్నారు.

# మోడీ నాయకత్వంలో ఊహాకందని అభివృద్ధి సాధించాం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి

**సూర్య జగిత్యాల టౌన్**



బీజేపీ నేతృత్వంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశం ఊహాకందని అభివృద్ధి సాధించిందని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. “గావ్ చలో బస్తీ చలో” అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల పట్టణ ప్రవాసి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ “గావ్ చలో బస్తీ చలో” అభ్యన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. వార్డ్ స్థితిగతులను పరిశీలించి అ వార్డ్ లో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్న వివిధ సంఘాల నేతలను, కవులు, కళాకారులు, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలని కార్యకర్తలకుశ్రావణి సూచించారు. బీజేపీ ప్రభుత్వ0 చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలని శ్రావణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న,రంగు గోపాల్, కన్వీనర్ గాదాసు రాజేందర్, కో కన్వీనర్ బడే శంకరన్న, పవన్ సింగ్, బైరి రాజేందర్, మామిడాల రాజగోపాల్, మర్రిపల్లి సాగర్ మమత, లక్ష్మి, పుష్ప, మధురిమ బూత్ అధ్యక్షులు , బిజెపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులుగా అశోక్.

**సూర్య ఇబ్రహీంపట్నం**





ఇటీవల జరిగిన టీచర్స్ ప్రమోషన్స్, బదిలీల నేపథ్యంలో, %్పూ=ుఖఙూ% ( ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులుగా గత 12 సంవత్సరాలుగా పనిచేసిన మద్దిరాల గణేష్, ఇబ్రహీంపట్నం మండలము నుండి మెట్పల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు యల్లా అమర్నాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులుగా జే అశోక్, ప్రధాన కార్యదర్శిగా వి వెంకటేశ్వరరావు మండల అసోసియేట్ అధ్యక్షులుగా దాసరి నవీన్ ను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు వారు ప్రకటించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రతిపాదనలో, ప్రభుత్వ ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ పరిధి పెంచకపోవడం పాత స్లాబ్ లనే తిరిగి కొనసాగించడం వలన, ఎక్కువ మొత్తం పన్నులు కట్టాల్సి వస్తుందని బడ్జెట్ తో ఉద్యోగస్తులకు నిరాశే మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మాజీ అధ్యక్షులుగా మద్దిరాల గణేష్, నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జె అశోక్, ప్రధాన కార్యదర్శి శ్రీ వి వెంకటేశ్వరరావు, %్గూఎూ% ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి మధు, శ్రీ కోదండపాణి, శ్రీ రాజేందర్, శ్రీ శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్, ఇబ్రహీంపట్నం కార్యవర్గ సభ్యులు చిన్నయ్య, జనార్ధన్, రమాకాంత్, శ్రీధర్, జగన్మోహన్, రాజేందర్, సందీప్, రమేశ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాల పరామర్శ

### - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని రామకిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుంటి లక్ష్మీదేవి భర్త గుంటి భూమయ్య , కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిర్ర చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి మృతి కి గల కారణాలను తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగారావు, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, కొడిమ్యాల పట్టణ బారాస అధ్యక్షులు కొత్తూరి స్వామి, బారాస %ంఎ% సెల్ మండల అధ్యక్షులు నేరెల్ల మహేష్, దుబ్బాక అరుణ్,సంబ లక్ష్మీ రాజం, శంకర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరికి సన్మానం

### - సన్మానించిన లశెట్టి నందయ్య స్వామి

**సూర్య ధర్మపురి:**



ధర్మపురి మండలం శాలపల్లెకు చెందిన ఆంజనేయ స్వామి భక్తుడు లశెట్టి నందయ్య స్వామి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ను శాలపల్లెకు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్ చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, వొజ్జల లక్ష్మణ్, రవీందర్, సుముఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, బ్రాంజ్ మెడల్ సాధించి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శుక్రవారం కలిశారు. ఎమ్మెల్యే క్రీడాకారులను సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు దావా సురేష్ ,మతులపురం శేకర్, వంశీ బాబు,రవి శంకర్,శరత్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేకాధికారికి సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలం లోని డబ్బ గ్రామానికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, డబ్బా గ్రామ మాజీ ఉపసర్పంచ్ బుస రాజేశ్వర్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాడే శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్కాలర్ షిప్ ల ధరఖాస్తులకు గడువు పొడిగింపు

**సూర్య జగిత్యాల**

2023-24 విద్యా సంవత్సరానికి గాను జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఓసి విద్యార్థులు కాలేజీల్లో స్కాలర్ షిప్ లు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడానికి గడువు మార్చి 31 కి పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు http://Telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకొవాలని సూచించారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిన ఘనత విజయ రమణారావుదే

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిన ఘనత పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకే దక్కుతుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల హుస్సేన్ మియా వాగు లో ప్రవహిస్తున్న సాగునీటిని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్, రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా కష్టకాలంలో పంటల సాగుకు హుస్సేన్ మియా వాగులో ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంటలను ఆదుకున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, నాయకుల కు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మాజీ



ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ హుస్సేన్ మియా వాగు పరివాహ ప్రాంతంలో గల పంట పొలాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎస్ఆర్ఎస్పి అధికారులతో మాట్లాడి హుస్సేన్ మియా వాగులోకి నీటిని విడుదల చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రాజెక్టుల్లో నీటి ఎద్దడి తక్కువ ఉన్నప్పటికీ రైతులకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో %ణ-86,ణ%-83 కెనాల్ కాల్వల ద్వారా నీటిని వాగులోకి విడుదల చేయడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంలో ఎస్సారెస్పీ కాలువలు చెత్తాచెదారం, మట్టి తో పూర్తిగా పూడుక పోయాయని వాటిని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నెల రోజులుగా ఆరు జెసిబి లను ఏర్పాటుచేసి పూడికతీత పనులు చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించి చివరి ఆయకట్టు అయిన ఇదులపూర్ గ్రామానికి సాగునీరు అందించి రైతులను ఆదుకున్నమన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్నామని, రైతుల పక్షాన నిలిచే విజయ రమణారావు ఎమ్మెల్యేగా గెలిచాడని ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, రావి సదానందం, ఓరుగంటి కొమురయ్య గౌడ్, అల్లం దేవేందర్, మాదాసి సతీష్, ఎండి సజ్జు ,ఎండి కలీముద్దీన్, బంగారు రమేష్,సబ్బని రాజమల్లు, పొట్యాల మొండయ్య, మొగిలి సదానందం, మేడి అశోక్ గౌడ్, గీసరాజు, సాధనవేన కొమరయ్య, గాజుల మోహన్, నెదురు రమేష్, రానవేన క్రాంతి, రామచంద్రం, రాజేశం, రహీం, సురేష్ తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో సర్పంచుల సేవలు మరువలేనివి

## - కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయా గ్రామ సర్పంచులను శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూనెటి సంపత్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన సేవలు అభినందనీయమన్నారు. గ్రామాల్లో ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్డు, మురికి కాల్వల నిర్మాణం, ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేసి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి అవార్డులకు గ్రామాలు ఎంపిక అయ్యేవిధంగా సర్పంచులు కృషి చేశారన్నారు. నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపో తారన్నారు. సర్పంచులది పదవికాలం మాత్రమే పూర్తయ్యిందని, కాని ప్రజలకు మరిన్ని సేవలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ చారి తాహాసిల్దార్ జాహెద్ పాషా, ఏవో నాగార్జున, ఎంపీ ఓ గోవర్ధన్, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య,ఏపీవో మంజుల, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సూపరిండెంట్ పాలు సురేష్, ఏ ఈ జగదీష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవులకే విరమణ... ప్రజా సేవకు లేదు

## - తాజా మాజీ అందుగుల పల్లి సర్పంచ్ కారే శారదా - శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్02:**



విరమణ అనేది కేవలం పదవులకే నని ప్రజా సేవకు విరమణ ఉండదని అందుగులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కారే శారదా - శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం లోని అందుగులపల్లి గ్రామంలో 5 ఏళ్ళు పరిపాలించిన సర్పంచ్, పాలక వర్గానికి శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కారే శారదా - శ్రీనివాస్, ఉప సర్పంచ్ తలారి స్వప్న - సాగర్ తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అందుగులపల్లి గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు ఇదే విధంగా సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. 5 సంవత్సరాల కాలం లో సుమారు 3 కోట్ల నిధులతో సిసి రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, డంపింగ్ యార్డ్, సామూహిక మరుగుదొడ్లు, స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ లు, బోర్ వెల్స్, కెనాల్ పై వంతెన నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు మాజీ సర్పంచ్ శారదా పేర్కొన్నారు. పధవి ఉన్న లేకున్నా గ్రామ అభివృద్ధి కి సహకారం అందిస్తానని, ప్రజా సేవకు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి పందిళ్ళ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, సి ఏ లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా.

## - తాహాసిల్దార్ జాహెద్ పాషా.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని గంగారం గ్రామ ప్రత్యేక అధికారి తాహాసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన ఏర్పాటు చేయగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా కాల్వ శ్రీరాంపూర్ తాహాసిల్దార్ జాహెద్ పాషా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా గ్రామ పంచాయతీకి వచ్చిన తాహాసిల్దార్ కు కార్యదర్శి మామిడి రమేష్ ,మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్ తో పాటు మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రత్యేక అధికారి జాహెద్ పాషా ప్రభుత్వ పాఠశాల,తోపాటు గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంగారం గ్రామ ప్రత్యేక అధికారి జాహెద్ పాషా మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ ల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు గంగారం గ్రామ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించా నన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అభివృద్ధికి గ్రామస్తులందరూ సహకారం అందిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మామిడి రమేష్ ,మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ,ఎంపీటీసీ కదురు మానస సతీష్ ,మాజీ వార్డు సభ్యులు గుడ్ల సంపత్ ఆవుల తిరుపతి ముస్కు సౌజన్య అశోక్, నాయకులు రేకుల రఘు, కూస సతీష్, మేడి అశోక్ గౌడ్, కారోబార్ విట్టం సంపత్,గ్రామస్తులు రాజయ్య, శంకర్, సదయ్య,సిబ్బంది తదితరులున్నారు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి

## - తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధి అందరి సహకారంతోనే జరిగిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ - శ్యామల అధ్వర్యంలో పాలకవర్గమును సన్మానించారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం పూర్తిగా చొరవ చూపిందని ఎంపీటీసీ సంపత్ అన్నారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్, ఉడుత శంకర్, బొంగురాల రవి, కుంట సదాలక్ష్మి, గెల్లు చామంతి కృష్ణ, ఉనుకొండ మధు కర్ రావు, వేగోళపు మల్లయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఎం.ఎల్.ˉ వాచ్.పి కర్రవుల నవ్య, ఏ.ఎన్.ఎం లు మన్నాల రాణి, ఆశ వర్కర్లు పంజా శాంత, గడ్డం సునీత, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, తెరాస అధ్యక్షులు భాద్రపు ప్రశాంత్ రావు, సందవెన కుమార్, బోగే సతీష్, ముక్కెర సతీష్, పెంచాల అభిలాష్, సిరిపురం రమేష్, డాంక రాజ్ కుమార్, ఓరం అనిల్ వర్మ, కండే భూమేష్, తదితరులు పాల్గొన్నారు.






# కంటిన్యూయస్ మైనర్ పనితీరు పై వీడియో కాన్ఫరెన్స్

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి వ్యాప్తంగా ఆయా బొగ్గు గనుల్లో ఉన్న కంటిన్యూయస్ మైనర్ యంత్రాల ద్వారా బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పని తీరు, లక్ష్యాల సాధనకు చేపట్టవలసిన ప్రణాళికలపై సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ డైరెక్టర్(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి అన్ని ఏరియాల జిఎం లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు చేపట్ట వలసిన ప్రణాళికలు, కంటిన్యూయస్ మైనర్ యంత్రాల పనితీరు, బొగ్గు కటింగ్ సమయం లో చేపట్ట వలసిన రక్షణ చర్యల పై చైర్మన్ పలు సూచనలు చేశారు. భూగర్భ గనులలో కంటిన్యూయస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కీలకమని వాటిని సాధ్యమైనంత వరకు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ జిడికె-11 ఇంక్లైన్ లో ఎప్పటికప్పుడు కంటిన్యూయస్ మైనర్ల ద్వారా బొగ్గు కటింగ్ పరిశీలిస్తున్నామని, అన్ని రకాల రక్షణ సూత్రాలను పాటించడం జరుగుతుందని చైర్మన్ కు తెలిపారు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో 11 గ్రూప్ ఏజెంట్ సిహెచ్.శ్రీనివాస్, జాయి మైనింగ్ సర్వీసెస్ ప్రాజెక్ట్ అధికారి శుక్లా, జెంకో ప్రాజెక్ట్ అధికారి రాకేశ్ పాల్గొన్నారు.



# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఇన్ఫోసిస్ కంపెనీ సందర్శన....

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల యొక్క విద్యార్థులు ఇన్ఫోసిస్ కంపెనీ ఆహ్వానం మేరకు సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ యొక్క సందేహాలను కంపెనీ యొక్క అనుభవజ్ఞులైన ఉద్యోగులచే నివృత్తి చేసుకున్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీ మరియు టాస్క్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ నవత మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఇండస్ట్రీ సందర్శనల వలన తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ రంగాలకు సంబంధించిన కంపెనీలను సందర్శించుతూ తమ యొక్క ప్రాక్టికల్ అవగాహనను పెంపొందించుకుంటున్నారని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ అధికారి పి. పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె .వెంకటేశ్వర్లు మరియు విభాగపు అధిపతులు బూర్ల శ్రీనివాస్, ఆడిచర్ల రమేష్, వంశి రాజ్, నికిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ (రెన్యువల్/ఫ్రెష్) స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ ఎస్సి విద్యార్థిని, విద్యార్థులు అందరూ స్కాలర్షిప్ లు పొందుటకు వీలుగా విద్యార్థుల యెక్క వివరాలను వారి దరఖాస్తులలో సరిగా పరిశీలించి, http://telanganaepass.cgg.gov.in ఈ ఆన్లైన్ వెబ్ సైట్ లో పొందుపరచాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ కోరారు.

# జీవో నెంబర్55 ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## - ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మన్వాడ నందు

**సూర్య జగిత్యాల టౌన్**

వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములు లను హైకోర్టుకు కేటాయించవద్దని, జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి అని యూనివర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల పై, రాష్ట్ర కార్యదర్శి ఝూన్సీ పై పోలిసులు క్రూరంగా జుట్టు పట్టుకోని బైక్ పై లాగుతూ వెళ్లడం రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గ పాలనకు నిదర్శనం అని దీనికి కారణమైన కానిస్టేబుల్స్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మన్వాడ నందు మాట్లాడుతూ వ్యవసాయ ,ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని గత నెల రోజులుగా యూనివర్సిటి వద్ద ఏబీవీపీ నిరసనలు, ధర్నా లు చేయడం జరుగుతుందన్నారు. అగ్రికల్చర్ వర్సిటీ అంటేనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా మార్చాలన్నారు.రైతులకు నష్టాలు



జరగకుండా రైతులు పండించే ప్రతి పంటకు లాభం వచ్చే విధంగా నూతన వంగడాలను విత్తనాల పై పరిశోధన, అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన వర్సిటీ అని, అలాంటి వర్సిటీలో 35 సంవత్సరాలుగా మెడిసిన్ ప్లాంట్స్, వెజిటేబుల్స్ సీడ్స్ ఆ గ్రూప్ లు ఫారెస్ట్రీ మొదలగు వాటిపై ఎన్నో రకాల పరిశోధనలు జరిగి తెలంగాణ రాష్ట్రంలో రైతులను రైతాంగాన్ని పటిష్టం చేయడానికి ఎనలేని కృషి చేయడం జరుగుతుందన్నారు. కానీ నేడు అగ్రో బయోడైవర్సిటీ కొనసాగుతున్న పార్కులో రాష్ట్ర హైకోర్టుకు సంబంధించిన భవనాలను కట్టడానికి జీవో నెంబర్ 55 ను తీసుకోవచ్చున్నారు. యూనివర్సిటీలో దాదాపుగా 100 ఎకరాల భూమిని తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది కానీ హైకోర్టు బిల్డింగ్ ను ఈ ప్రాంగణంలో కట్టొద్దని ఏ బి వి పి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అగ్రికల్చర్ వర్సిటీలో హైకోర్టు భవనాలను కట్టడం అంటే తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని తుంగలో తొక్కి వ్యవసాయ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమేనని అదేవిధంగా గ్రామీణ విద్యార్థులు విద్యను దూరం చేసి పరిశోధనలు జరగకుండా ప్రభుత్వం కుట్ర పొందుతుందని ఏబీవీపీ తెలుపుతుంది.కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించె నిర్ణయం వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో ఏబీవీపీ రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొందించి యూనివర్సిటీలో గుంట భూమి కూడా వదలమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ నీరేటి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిరేటి మనోహర్ జోనల్ ఇంచార్జ్ ప్రశాంత్ జస్వంత్ రంజిత్ శివాజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ను సన్మానించిన పాత్రికేయులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను శుక్రవారం రామగిరి పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల కాలంలో సర్పంచ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, ఊట్ల తిరుపతి రెడ్డి, సూత్రం శ్రీధర్, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్,ఎకు. రవీందర్, సిద్ధం ప్రదీప్, దాసరి భరత్ పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డిని సన్మానించిన సీనియర్ సిటీజేన్స్

**సూర్య జగిత్యాల**



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం దేవిశ్రీ గార్డెన్స్ లో భారత సురక్ష సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పౌర సన్మానం వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,ప్రధాన కార్యదర్శి జి.విశ్వనాథం,పట్టణ కార్యదర్శి మానాల కిషన్, ,భారత సురక్ష సమితి జిల్లా అధ్యక్షుడు ఏ.సి.ఎస్.రాజు,కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.

### ప్రత్యేక క్లాసు తీసుకున్న తాహసిల్దార్ జాహిద్ పాష.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, అదేవిధంగా పాఠశాలలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహేద్ పాషా అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉదయం నిర్వహించే ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులకు కొద్దిసేపు క్లాసు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అహర్నిశలు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళిక బద్దంగా చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని, గ్రామాల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని విద్యనభ్యసించాలన్నారు. ప్రత్యేక తరగతులకు తప్పనిసరి హాజరై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అపారమైన బోధన అనుభవం ఉన్న అధ్యాపకులచే ప్రభుత్వం విద్యా బోధన చేస్తుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి ,హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు మెప్మా ఆర్పిల వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పిలకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇప్పించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్పిల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పాలకవర్గానికి గ్రామస్తుల సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి మాజీ గ్రామ సర్పంచ్ ఆకుల చిరంజీవి తో పాటు పాలకవర్గం సభ్యులను గ్రామస్తులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.గత ఐదేళ్లుగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని,సంక్షేమ పథకాల అమలుపై కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల చిరంజీవి, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు కటుకూరి రాజ్యలక్ష్మి, సొల్లూరి నవత, కంచెన ఓదెలు ,కాసర్ల రజిత, మారుపాక స్వరూప, గట్టు పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీను, పంప్ ఆపరేటర్ రాజు, సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి జాతర .. మూగ జీవాల కడుపు నింపుతుంది...

**సూర్య పెద్దపల్లి**



పాపం అవన్నీ మూగ జీవాలు.. అడవిలో ఎలాంటి ఆహారం దొరక పోవడంతో బక్క చిక్కిపోతున్నాయి మర్కటాలు.. ఎటు పోవాలో తెలియక అల్లడిల్లుతూన్నాయి. మేడారం సమ్మక్క సారలమ్మ దేవుళ్ళ పుణ్యమా జాతరకు వచ్చే భక్తులు ఇచ్చే అరటి పండ్లు, కొబ్బరి చిప్పలు, ప్రసాదం వంటి వాటితో కడుపు నింపుకుంటున్నాయి. మేడారం జాతరకు అధిక సంఖ్యలో వెళుతున్న భక్తులు వానరాలకు ఆహారాన్ని అందజేస్తున్నారు. పెద్దపెల్లి పట్టణానికి చెందిన రఘు అనే యువకుడు శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకోవడానికి వెళుతుండగా రహదారి వెంట ఆకలితో అలమటిస్తున్న కోతులను గమనించి వివిధ రకాల ఫలాలను ప్రసాదాలను అందజేసి ఆకలి తీర్చాడు. అడవిలో ఎలాంటి పండ్లు దొరకపోవడంతో జాతరకు వచ్చే భక్తులు ఇచ్చే వాటిని తింటూ మర్కటాలు తమ ఆకలిని తీర్చుకుంటున్నాయి..

## హౌసింగ్ బోర్డులో అక్రమ కట్టడాలను పరిశీలించిన అధికారులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 688 సర్వే నెంబర్ లో గల అక్రమ కట్టడాలతో పాటు అక్రమంగా గురైన స్థలాన్ని వరంగల్ హౌసింగ్ బోర్డ్ డిప్యూటీ ఈ ఈ రవి ప్రసాద్ ఏ ఈ పృథ్వీరాజులు పరిశీలించారు .హౌసింగ్ బోర్డ్ కాలనీలో హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన స్థలం ఉండగా ఆ స్థలం తమదే అంటూ మున్సిపల్ అధికారులు పాతిపెట్టిన బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ మొత్తం స్థలం 11 ఎకరాల 36 గుంటలు ఉందని ఇందులో మునిసిపల్ పాలకవర్గానికి ఎకరం ఆరు గుంటల స్థలాన్ని అప్పగించ డం జరిగిందన్నారు. ఎం ఐ జి గృహాలకు 24, ఎల్ ఐ జి ఒకటి లో111 ,ఎల్ ఐ జి రెండు లో 38 స్థలాలను రోడ్డు డ్రైనేజీలతో కలిపి కేటాయించడం జరిగిందన్నారు .ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ లో ఉన్న స్థలంలో కొంతమంది ఆక్రమించు కొని గృహాలు నిర్మించుకున్నారని వాటి వివరాలను మొత్తం సేకరించి నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అప్పగిస్తామని ఆ తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని అన్నారు. మునిసిపల్ కి కేటాయించిన స్థలంలో పలుచోట్ల అక్రమకు గురైందని అయినప్పటికీ వారు పట్టించుకోలేదని వెల్లడించారు. హౌసింగ్ బోర్డ్ స్థలంలో ఎవరైనా అక్రమనకు చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డుడ్యాం వద్ద బ్రిడ్జి లు నిర్మించాలని వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్ద బొంకూర్ నుండి ఓదెల కు వేస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణం కొతపల్లి మీదుగా వెళ్తుంది. కొత్తపల్లి పెద్దబొంకూరు గ్రామ పరిధిలోని దస్తగిరి పల్లె గ్రామాల మధ్య ఉన్న రోడ్డు డ్యాం ల వద్ద బ్రిడ్జ్ నిర్మాణలు డబల్ రోడ్డు పనుల్లో అనుమతి లేదు. కావున డబల్ రోడ్డు నిర్మాణం తో పాటు బ్రిడ్జ్ ల నిర్మాణాలు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈ ఈ రాములు కు క్రాంతి లెనిన్ వినతిపత్రం అందజేశారు. లెనిన్ మాట్లాడుతూ దశబ్దలా కాలంగా వర్షాలకు రాకపోకలు నిలిచిన గాని బ్రిడ్జిల నిర్మాణం చేయకుంటే డబల్ రోడ్డు వేసిన వృధా అవుతుందని వాపోయారు. ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని వినతి పత్రంలో కోరారు. ఆయన వెంట ఈరవేన రాజేందర్ వున్నారు.

## రాఘవపట్నం గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామపంచాయతీ పాలకవర్గానికి, రాఘవపట్నం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గొల్లపల్లి మండల ఎంపీడీవో నవీన్ కుమార్, రాఘవపట్నం గ్రామపంచాయతీ కార్యదర్శి కనకలక్ష్మి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగరేడ్డి మధుకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య తో పాటు మాజీ వార్డు సభ్యులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో నవీన్ కుమార్, మాట్లాడుతు గత ఐదు సంవత్సరాల నుండి రాఘవపట్నం గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది ఎంతగానో కృషి చేశారని జిల్లా లోని ఉత్తమ గ్రామపంచాయతీగా రాష్ట్రంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులు అందుకునే స్థాయిలో నిలబెట్టిన పాలకవర్గానికి సిబ్బందికి, గ్రామ ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు, మండల అధికారులకు జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలలో పదవీ విరమణ ఉండదని నిరంతరం ప్రజల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒద్నల అంజయ్య, మాజీ వార్డు సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్, ఎలేటి లత, ముప్పిడి శ్రీనివాస్, బుర్ర పుష్పలత, కాళ్ల చంద్రశేఖర్, తొడవేణి లత, చిట్యాల శ్రీకాంత్, ఆరెల్లి నవ్య, కంకణాల రజిత, కో-ఆప్షన్ నెంబర్ జెట్టి లత గ్రామపంచాయతీ సిబ్బంది అంకం ప్రభాకర్, గాదం శ్రీను, బుర్ర తిరుపతి గౌడ్, ముప్పిడి తిరుపతి సింగదాసరి లచ్చయ్య, కొడిమ్యాల లచ్చయ్య, కొత్తురి సత్తవ్వ,సుంకే దేవావ్వ, పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవం వేడుకలు రత్నాపుర్ గ్రామములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధి కూలీల చేత కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ పర్సన్ తిమ్మారాజు.శరత్ కుమార్, ఎంపీడీఓ ఇనుముల. రమేష్ ఇంఛార్జి ఏపీడీ అమృత్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్ ఎలబోయిన.మహేష్ .ఫీల్డ్ అసిస్టెంట్ సందెవేన. జ్యోతి కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సూర్య వేములవాడ టౌన్

తెలంగాణ రాష్ట్ర%శీ% లో అత్యంత ఎక్కువ జానాభ కల్గియున్న మున్నూరుకాపు సామాజిక వర్గానికి మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా పోరాటం చేసిన గత ప్రభుత్వాలు పట్టించు కోలేదనీ మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో అన్ని జిల్లాల అధ్యక్షులతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,



ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లను కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని అడగగా త్వరలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ హామీ ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసలకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో గత పది సంవత్సరాలనుండి నడిపిస్తున్న మున్నూరుకాపు నిత్యాన్నాసత్రం 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా 11వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో కుల బాంధవులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోయినేని బాలయ్య, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మీనారాయణ, నామాల శేఖర్ , సార శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు

సూర్య వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు నాలుగవ రోజు పలువురు కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. హరికథ, వైలెన్ కచేరీ, సంగీత విభావరి,నృత్య ప్రదర్శన చేశారు. భక్తులు కార్యక్రమాలను వీక్షించారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన షురూ అయింది.

### రెండు గ్రామా పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించారు.

సూర్య బోయినపల్లి



గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. సర్పంచుల పాలక వర్గం గడువు గురువారంతో ముగిసి పోవడంతో ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించే విధంగా పంచాయతీ రాజ్ శాఖ జీవో నెంబర్ విడుదల చేసింది. శుక్రవారం ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ స్థాయి అధికారులు బాధ్యతలు స్వీకరించారు. బోయినపల్లి మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా, గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమకం చేపట్టారు. బోయినపల్లి, బూరుగుపల్లి నల్ల రాజేందర్ రెడ్డి ,అనంతపల్లి కోరెం డి పుష్పలత, దేశాయ్ పల్లి, తడగొండ ఎం రమేష్, దుండ్రపల్లి ,మల్కాపూర్ రమాదేవి, గుండన్నపల్లి, స్తంభంపల్లి హరీష్, జగ్గారావు పల్లి డి జ్యోతి, వరద వెల్లి, కొదురుపాక ఏ గంగా తిలక్, వెంకట్రావుపల్లి కె రాధిక రెడ్డి, కొత్తపేట, మల్లాపూర్ విష్ణువర్ధన్, మానువాడ ప్రసన్న, మర్ల పేట, విలాసాగర్ అరుణ జ్యోతి, నర్సింగాపూర్, విలసాగర్ డి అజయ్ రెడ్డి, రామన్నపేట ,రత్నంపేట ఏ ప్రణీత, గ్రామాల ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు గ్రామాల్లో సర్పంచులు చేసిన వివిధ అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. కొన్ని పనుల బిల్లులు పెండింగ్ దశలో ఉండగా, కొందరు సొంత డబ్బులతో పనులు చేసి రికార్డులు కానివి కూడా ఉన్నాయి. పదవి కాలం ముగిసిపోవడంతో డబ్బులు ఎలా అనే సందిద్దంలో పడ్డారు సర్పంచులు. ఈ పరిస్థితుల్లో పెండింగ్ బిల్లులు పొందడం కోసం సర్పంచులు ఆందోళన బాట పట్టే అవకాశం కూడా కనిపిస్తుంది.



## కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి..

### ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి.. కడారి రాములు

సూర్య వేములవాడ టౌన్

వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఈనెల 16 న దేశవ్యాప్తంగా కార్మికుల పలు సమస్యలను,డిమాండ్లను పరిష్కరించాలని నిర్వహించున్న వివిధ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సీ) అధ్వర్యంలో కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్లా దేవరాజ్, వావిలాల శంకర్, మల్లేపల్లి బాబు,పొలం రాజయ్య, వెంకటేష్, మల్లేశం, రాజేందర్, ఏఐటీయూసీ కార్మికులు,నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు గోరుముద్ద

సూర్య ఎల్లారెడ్డిపేట:

గొల్లపల్లి పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు గోరు ముద్ద కార్యక్రమాన్ని డాక్టర్ ఆంజనేయులు ఆంజనేయులు గౌడ్ ప్రారంభించారు. పాఠశాల మీద అభిమానంతో 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధ్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం, చక్కటి విద్యా భ్యాసం సాధ్యమని అన్నారు. 10 వ తరగతి విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక మురళీధర్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించిన ఆర్టీసీ మేనేజర్

సూర్య సిరిసిల్ల టౌన్



బస్సుల కొరకు అడుగుతే విద్యార్థుల మీద కేసులు పెడదామని బెదిరించిన ఆర్టీసీ డిపో మేనేజర్ శుక్రవారం పాత బస్టాండ్ లో విద్యార్థులు బస్సు ఎక్కుతుండగా వారిని దింపి వేయడం జరిగిందనీ ఇట్టి విషయాన్ని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అక్కడికి చేరుకొని డిపో మేనేజర్ తో మాట్లాడడంతో మేనేజర్ విద్యార్తులతో,విద్యార్థి నాయకులతో దురుసుగా మాట్లాడటమే కాకుండా,బస్సుల కోసం ఇంకో సారి మా దృష్టికి తీసుకు వచ్చిన,విద్యార్థుల కోసం ధర్నాలు చేసిన మీ పైన పోలీస్ కేసులు నమోదు చేయిస్తానని బెదిరించారు. అంతే కాకుండా బస్టాండులో ఉన్నటువంటి బస్సులలో సర్దుకు పోవాలని లేదంటే నడుచుకుంటూ వెళ్ళలని అన్నారు. అంతేకాకుండా అవసరం అనుకుంటే ఎక్స్ప్రెస్ బస్సులలో టికెట్ తీసుకుని వెళ్ళండి అని అమర్యాదగా మాట్లాడడం జరిగిందన్నారు. డిపో మేనేజర్ పై కలెక్టర్ కు,ఆర్టిసి ఎండికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎడల ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,జగన్,నవీన్, సందీప్, స్వామి,నరేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్పీ అఖిల్ మహాజన్.

సూర్య వేములవాడ టౌన్



వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో ఈ నెల 8, 9 లలో శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జాతర మహోత్సవ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. 8 వ తేదీన మాఘ అమావాస్య రోజున పోచమ్మ బోనాలు నిర్వహించనున్నారు. 9 న శివ కళ్యాణం, రథోత్సవం భక్తులకు దర్శనం ఉంటుందని కమిటి సభ్యులు తెలిపారు. భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య, అచ్చ శంకర్, గుంట కొమురయ్య,మాసం విష్ణు, బండి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి

సూర్య ముస్తాబాద్



ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన మండలములో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ముస్తాబాద్ మండలము మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన గుడసాగర్ రెడ్డి(18) అను నతడు ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతూ కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటూ ఉద్యోగము వస్తుందో లేదో అని, మానసిక వేదనకు గురై శుక్రవారం రోజున తన వ్యవసాయ పొలము వద్ద ఉరి వేసుకొని మృతి చెందినట్లు తన తండ్రి గూడ సంజీవ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రత్నాపూర్ ఇంచార్జ్ సెక్రెటరీ గా కరీమా బేగం

సూర్య సెంటినరీ కాలనీ



రామగిరి మండలం రత్నాపూర్ ఇంచార్జ్ సెక్రెటరీ గా ఎం.ఏ.కరీమా బేగం శుక్రవారం విధులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న సెక్రటరీ పెండ్లి రమ్య దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు.

## బోయినపల్లి ప్రత్యేక అధికారిని శాలువాతో సన్మానించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

సూర్య బోయినపల్లి



తెలంగాణలో సర్పంచ్ ల పదవీకాలం గురువారంతో ముగియడంతో శుక్రవారం రోజు బోయినపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నల్ల రాజేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు . ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్నం ప్రసాద్ ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు

సూర్య సెంటినరీ కాలనీ

దేశవ్యాప్తంగా ఈ నెల 16 వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మె.... భారత్ బంద్ కార్యక్రమం విజయవంతం కై సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్జీ-3 ఎస్ఓటు జిఎం గుంజపడు రఘుపతి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. నిర్వహించడం జరిగింది. అనంతరం ఐఎఫ్టీయు నుండి బి అశోక్, ఏఐటియుసీ నుండి ఎం.సతీష్, సీఐటియు నుండి ఎస్ కే.పాషా, ఐఎఫ్టీయు నుండి ఈ.రాజేందర్, జి.రాములు, రత్న కుమార్, టిఎన్టియుసీ నుండి సల్ల రవీందర్, కంది చంద్రయ్య,దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తూ దేశాన్ని పెట్టుబడి దారులైన అంబానీ ఆదానిలాంటి వారికి తాకట్టు పడుతున్నాడని అన్నారు. దేశంలో రామమందిరం



పేరుతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 16 న సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు. మోడీ సర్కార్ చేపట్టిన సంస్క రణలు ప్రజలపై కార్మికుల పై రైతులపై మోయలేని భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ వారికి కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం, ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. 44 కార్మిక లేబర్ చట్టాలను మార్చి యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని, 13 నెలలు రైతు వ్యతిరేక చట్టాలపై ఢిల్లీ నడి ఒడ్డున రైతులు వీరోచితమైన పోరాటం నిర్వహించాలని, రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె విజయవంతం కై సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు, వివిధ రంగాలలో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులు సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు నాయకులు పి రమేష్, ఎస్.రజిత , కనక లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రోడ్ భద్రత ,ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## -ప్రాణం ఎంతో విలువైనది హెల్మెట్, సిట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపొద్దు

## - మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పిలుపునిచ్చారు. 35వ రోడ్ భద్రత మాసోఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద విద్యార్థిని, విద్యార్థులతో, ఆటో డ్రైవర్లు, వాహన దారులతో ఏర్పాటు చేసిన రహదారి భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తో కలసి జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35వ రోడ్ భద్రత మాసోఉత్సవాల్లో భాగంగా జిల్లాలో రోడ్ భద్రత అవగాహన కార్యక్రమాలు నిరహిస్తున్నాం అని,అంతే కాకుండా జిల్లాలోని ప్రతి పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో భాగంగా విద్యార్థులకు అవగాహన



కల్పిస్తున్నాం అన్నారు.ప్రజలు రోడ్ భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని కోరారు. ప్రాణం ఎంతో విలువైనది అని మన మీద మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని అన్నారు. మద్యం సేవించి, నిర్లక్ష్యంగా ,ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ లో ,అవగాహన రహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీద తెచుకోవద్దని కోరారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్ డ్రైవింగ్ చేయడం నేరం కాబట్టి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని సూచించారు. రహదారులు ప్రాచీన నాగరికతకు చిహ్నం అని, రహదారులు పచ్చని నీడనిచ్చే చెట్లతో కళలాడలే తప్ప రక్తపు మరకలతో తడసిపోవద్దని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్ భద్రత నియమాలు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.అనంతరం ట్రాఫిక్ ఎస్.ఐ రాజు విద్యార్థులతో, వాహనదారులతో రహదారి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వాహన దారులు పాల్గొన్నారు.

# ఈనెల 6న బీఆర్ఎస్ పార్టీ సమావేశం

## -తన హయాంలో జరిగిన అభివృద్ధిపై చేస్తున్న ఆరోపణలు మానుకోండి - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**

ఈనెల 6న ఉదయం 11 గంటలకు ఇక్కడి ఎన్టీపీసీ లోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతీ అసెంబ్లీ నియోజ కవర్గంలో పార్లమెంట్ సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా రామగుండం నియోజక వర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమా వేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ



మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామ, పట్టణ, డివిజన్ స్థాయి అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, మాజీ సర్పంచులు, కార్పొరేటర్లు, ఎంపిటిసిలు, జెడ్పీటిసి, మహిళా, మైనారిటీ, విద్యార్థి, యువజన విభాగం నాయకులు కార్యకర్తలను అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాల ంలో డిఎంఎఫ్ టి, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, సిఎం ప్లాన్ గ్రాంట్ నిధులతో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చడం జరిగిందని చందర్ వివరించారు. తన హయాంలో ప్రారంభించిన రోడ్లు, భవనాలను మళ్ళీ ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించడం జరుగుతుందని, పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కు సూచించారు. తమ హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదనే ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలి కారు. ఇంకా ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి, కార్పొరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు గోపు ఐలయ్య యాదవ్, మెతుకు దేవరాజ్, అచ్చె వేణు, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జాహెద్ పాషా, చల్లగురుగుల మొగిలి, చల్ల రవీందర్ రెడ్డి, మొహిద్ సన్నీ, నిట్టూరి రాజు, శ్రావణ్, స్వప్న, జడ్సన్ రాజు, తోకల రమేష్, గఫూర్ పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ పోరాటయోధులకు సమరయోధులుగా గుర్తింపు.

## - త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి.

**సూర్య జగిత్యాల**



ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషిచేసిన వారిని స్వాతంత్ర యోధులుగా గుర్తింపు కల్పించే విధంగా కృషి చేస్తానని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. భారత సురక్ష సమితి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి కి శుక్రవారం పౌర సన్మానం ఏర్పాటు చేశారు. జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ 1975- 77 కాలంలో దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించిందన్నారు. ప్రతిపక్ష నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. పత్రికలు, మీడియా సంస్థలపై ఉక్కు పాదం మోపి ప్రజాస్వామ్య గొంతు నులిమారని తెలిపారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతోమంది యువకులు, విద్యార్థులు ఉద్యమించారని, కొంతమంది పోలీస్ కాల్పుల్లో కూడా మృతి చెందారన్నారు. ఆనాడు ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వారు ఆర్థికపరంగా ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్నారని అలాంటి వారిని స్వాతంత్ర యోధులుగా గుర్తించి అన్ని రాయితీలు కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ పోరాట వీరులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపునిచ్చారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా లోక నాయక్ జయప్రకాష్ నారాయణ నాయకత్వంలో తాను కూడా విద్యార్థి నాయకుడిగా ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు వామపక్ష తీవ్రవాదులతో జరిగిన ఘర్షణలో తాను కత్తిపోట్లకు కూడా గురయ్యానని అన్నారు. జగిత్యాల ప్రాంతంలో రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ తదితరులు వామపక్ష తీవ్రవాదుల అరాచకాలను ఎదిరించి వారి చేతుల్లో వీరమరణం పొందారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనపై నమ్మకంతో గవర్నర్గా అవకాశం కల్పించార ని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సమన్వయకర్తగా ఉంటానని తెలిపారు. భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, మహిళ సంఘాలచే పౌర సన్మానాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్య. భారత సురక్ష సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రకాష్, బిజెపి నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, భూపతి రెడ్డి, అర్జున్ రావు, సంపూర్ణ చారి, కాశీనాథం, సింగం గంగాధర్, పోచ మల్లు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి మా ఇంటి ఇలవేల్పు

## - వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సూర్య ధర్మపురి:**

కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా కొనియాడే శ్రీ లక్ష్మీనరసింహస్వామి తమ ఇలవేల్పు అని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం కుటుంబ సమేతంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని, అభిషేకము, హెూమము, స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు అంతకు ముందు దేవస్థాన సాంప్రదాయ రీతిలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ యోగానంద, ఉగ్ర నరసింహ స్వామి, వెంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయములను వారు దర్శించుకున్నారు. దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్ వారిని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, సుముక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్. ధర్మపురి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సింహరాజ్ ప్రసాద్, జక్కు రవీందర్, రాజేష్, లక్ష్మణ్, రవి, సాగర్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల

# వరుస స్పెషల్ డ్రైవ్, వాహన తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ శుక్రవారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థుల భద్రత దృష్ట్యా పిల్లలను స్కూళ్లకు చేరవేసే ప్రయివేటు బస్సులు, వాన్ లు , ఆటోలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించామన్నారు. డ్రైవర్లకు యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా,డ్రైవర్స్ చరిత్ర గతంలో ఏమైనా రోడ్డు ప్రమాదాలకు గురిచేసిన కేసులు ఉన్నాయా లేదా ఆరాదీశామన్నారు. వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్స్ , ఇతర ధ్రువపత్రాలు,పొల్యూషన్ మరియు ఇన్సూరెన్సులు తనిఖీ చేసారు . స్కూల్ బస్సులు, వాన్ లు , ఆటోలు , టెంపో వాహనాలను నడుపుతున్న డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వివిధ స్కూళ్ళు మరియు కాలేజీలకు చెందిన 52 వాహనాలను తనిఖీ చేశామన్నారు. సరైన ధృవపత్రాలు లేని 18 వాహనాలను గుర్తించి వారికి ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. ఈ తనిఖీల్లో చాలా వరకు స్కూళ్లకు చెందిన బస్సుల్లో చిన్న పిల్లల కోసమై కేర్ టేకర్ లు అందుబాటులో వుంచట్లేదని గుర్తించామన్నారు.ఆయా పాఠశాలలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించామన్నారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా స్కూల్ బస్సులు , వాన్ లు నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్సు తో పాటుగా వాహనానికి సంబందించిన అన్నీ సరైన ధ్రువపత్రాలు కలిగి





వుండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ అధికారుల పదవి బాధ్యతలు

**సూర్య,రాయికల్**

గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది.కాగ రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండగా,అన్ని గ్రామాలకు గెజిటెడ్ స్థాయి అధికారులకు పదవి బాధ్యతలు అప్పగించారు.దీంతో మండలంలోని ఇటిక్యాల, సింగారావుపేట్,శ్రీరామ్ నగర్ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్,అల్లిపూర్, ఆలూరు,రామారావు పల్లె ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ ఖయ్యుం,రామాజీపేట ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,భూపతిపూర్ ప్రత్యేక అధికారిగా జిల్లా ఉపాధి



కల్పనాధికారి సత్యమ్మ,మైతాపూర్,ధర్మాజీపేట గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ డి ఈ భాస్కర్,వడ్డలింగాపూర్,వస్తాపూర్,దావన్ పల్లి ప్రత్యేక అధికారిగా పంచాయతీరాజ్ ఏ.ఈ. ప్రసాద్,మూట పెల్లి,వడ్డెర కాలనీ ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ ఏఈ ధనుంజయ్, కిష్టంపేట,బోర్నపల్లి,హోలియా నాయక్ తండ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తాసిల్దార్ గణేష్, అయోధ్య,చింతలూరు ప్రత్యేక అధికారిగా ఎస్సారెస్పీ ఏ.ఈ రాజేష్,తాట్లవాయి,మంక్య నాయక్ తండ,కైరిగూడెం,కురుమ పల్లి ప్రత్యేక అధికారిగా ఎంపీఓ సుష్మ,కటకాపూర్,జగన్నాథ్ పూర్ ప్రత్యేక అధికారిగా ఎంఈఓ గంగాధర్, కుమ్మరిపల్లి,చర్ల కొండాపూర్ ప్రత్యేక అధికారిగా ఆర్ అండ్ బి ఎ.ఈ.మధు, వీరాపూర్, ఉప్పు మడుగు ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్,కొత్తపేట,రాజనగర్ ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ ఏ.ఈ. వినయ్ పదవి బాధ్యతలు చేపట్టారు.కాగా వీరికి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచాలతో స్వాగతం పలికారు.

# సెంటినరీ కాలనీ లో విజయవంతంగా ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ 100 కనెక్షన్స్

**-ముఖ్య అతిథిగా ఎయిర్ టెల్ బిడిఎం మహేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గత నెల జనవరి లో ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ ను ఘనంగా ఎయిర్ టెల్ టెక్నికల్ హెడ్ సుధీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అతి తక్కువ రోజులలో ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ 100 కనెక్షన్స్ ని చేరడం తో తెలంగాణ చౌరస్తాలో ఎయిర్ టెల్ బిడిఎం సంధ్య వేణి మహేందర్ కేక్ ని కట్ చేశారు. మహేందర్ మాట్లాడుతూ అతి తక్కువ రోజులలో 100 కనెక్షన్స్ కి చేరుకోవడం చాల సంతోషకరమని అన్నారు. ఈ సేవలను సెంటినరీ కాలనీ వాసులు వినియోగించుకోవాలని ఫ్రాంచైజీ భాగస్వాములు మ్యాదరవేణి కుమార్ యాదవ్, ఎండీ గౌస్ బాబా కోరారు.

# గ్రామ పంచాయతీ విధులలో చేరిన స్పెషల్ ఆఫీసర్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో పలు గ్రామ పంచాయతీ లలో శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ లు విధులలో చేరారు. సర్పంచ్ ల పదవీ కాలం పూర్తి అయ్యింది. రామగిరి మండలంలోని ఆదివారం పేటకు పి.రాజబాబు( గిర్ధవార్), బేగంపేటకు బోర్కరి రామ చంద్రరావు (తాహసిల్దార్), బుధవారంపేటకు వి.నవీన్( ఏఈఓ),చందనాపూర్ కు ఉమేష్(సూపరేండెంట్), జల్లారం కు ఆర్. మౌనిక (ఏఈఓ),కల్వచర్ల కు భూక్యా మోహన్ నాయక్ (ఏవో), లద్నాపూర్ కు మంత్రి శృతి (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ), నాగ పిల్లికి దుర్గాప్రసాద్ (వెటర్నరి డాక్టర్), పన్నూర్ కు శర్మ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పెద్దపల్లి) ,రాజాపూర్ కు సమత,( ఏఎస్ఓ), రత్నాపూర్ కు కాటం.భాస్కర్(ఎంపీఓ), సుందిళ్ల కు రాములు(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ %డ%బి, పెద్దపల్లి), వెంకట్రావుపల్లె ఏ.రాకేష్, (డిప్యూటీ తాహసీల్దార్), పెద్దంపేట కబి రజిత (ఐసిడిఎస్ సూపర్వైజర్), నవాబు పెట్ క- ఇనుముల. రమేష్,(ఎంపీడీఓ), ముస్త్యల కు పి. శారద (ఐసిడిఎస్ సూపర్వైజర్), లొంక కేసారం కు ఏ. అరవింద్,(అగ్రికల్చర్ ఏఈఓ)లను నియమించారు.

# జిల్లాలో అసైన్ ల్యాండ్ చట్టం దుర్వినియోగంపై కమిటీ వేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ డిమాండ్**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో అసైన్ ల్యాండ్ చట్టం దుర్వినియోగం జరిగిందని దానిపై ఒక కమిటీ వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ను శుక్రవారం కోరారు. జిల్లాలో అసైన్ ల్యాండ్ చట్టం సెక్షన్-2 , సెక్షన్ 3 లు దుర్వినియోగం జరిగాయని సెక్షన్-2 లో పేర్కొన్నట్లు భూ పరిమితిని వ్యక్తికి మాగాణి రెండున్నర ఎకరాలు మెట్ట ఐదు ఎకరాలు కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులకు అసైన్ చేయరాదు అని చట్టంలో ఉంటే పరిమితి కంటే ఎక్కువ ఉన్న వారికి కూడా ప్రభుత్వ భూమిని అసైన్ చేశారని పేర్కొన్నారు. అలాగే ఆ అసైన్ చేయబడిన భూమిని సెక్షన్-3 కు విరుద్ధంగా భూ బదలాయింపు అనగా రిజిస్ట్రేషన్లు జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో జరిగాయని దీనిపై ఒక కమిటీ వేసి నిజనిర్ధారణ చేయవలసిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

# బీసీ కుల గణన చేపట్టడం హర్షనీయం.

**సూర్య పెద్దపల్లి**



బీసీ కుల గణనా చేపట్టడం సంతోషకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల బీసీ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, బడ్జెట్లో కూడా బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలు ఇచ్చిన హామీలను పూర్తిచేయాలని ఈ సందర్భంగా కోరారు. కుల గణన జరిగితే బీసీ వర్గాలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో సంపూర్ణ సాధికారత లభిస్తుందని శ్రీమన్నారాయణ అన్నారు.

# ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ ను కలిసిన ప్రణవ్

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వేణు గోపాల్ రావును శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా రత్న అవార్డుకు ఎంపికైన శ్రీ పురం వెంకట మాధవరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ (జేసిఐ) అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా రామగుండం మండలం న్యూ మారేడుపాక లోని శాతవాహన విద్యా సంస్థల వ్యవస్థాపకులు వెంకట మాధవరావు గత 40 సంవత్సరాలుగా విద్యా రంగంలో ఉంటు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దినందుకు గాను వీరిని ఔట్ స్టాండింగ్ విద్యా రత్న అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా అవార్డు కో ఆర్డినేటర్ భూపెల్లి జ్యోతి తెలిపారు. ఈ అవార్డును మంచిర్యాల లో ఈ నెల 4 వ తేదీ నాడు మంచిర్యాల జిల్లా జేసిఐ అధ్యక్షులు జేసి అరుముల్ల రాజు చేతుల మీదుగా అందచేయటం జరుగుతుందని తెలిపారు.

# మండలంలోఏడిఏఆకస్మిక తనిఖీలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలలో ధర్మపురి డివిజన్ ఏ డి ఏ ఆర్ రాంచందర్ ఫర్టిలైజర్ షాప్ లలో ఆకస్మిక తనిఖీలు చేశారు .షాప్ లలో స్టాక్ రిజిస్టర్ లు ఆన్లైన్ పాస్ బిల్లు లు తనిఖీ చేశారు. ప్రతి రైతుకు ఈపాస్ ద్వారానే ఎరువులు ఇవ్వాలని ,తప్పనిసరి బిల్లులు ఇవ్వాలని స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలనీహెచ్చరించారు. మండలంలోని ,కొత్తపేట, గ్రామంలోని మండల వ్యాప్తంగా దుకాణాలు లు తనిఖీలు చేశారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అయ్యోరి వినోద్ ,అజయ్ ,ఫిర్దోస్ ,మౌనిక లు పాల్గొన్నారు.

# సహృదయతను చాటుకున్న పోలీసులు

**సూర్య, హుజురాబాద్**



తమతో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేసుకున్న హెూంగార్డు సంపత్ కు తమ వంతు సహాయకంగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి పోలీసులు తమ సహృదయతను చాటుకున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డ్ గా పనిచేస్తున్న సంపత్ ఇటీవల ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ నుంచి కింద పడగా అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి పోలీసులు, హెూంగార్డులు దగ్గరి నుండి ఆసుపత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ కు తరలించారు. కాగా అతని తలకు సర్జరీ జరిగినందున హుజురాబాద్ డివిజన్ లోని ఏసిపి, సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది కలిసి 50,000 రూపాయలు జమ చేశారు. ఈ డబ్బు ను శుక్రవారం ఏసిపి హుజురాబాద్ జీవన్ రెడ్డి, హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ , ఎస్ఐ రాజు, సిబ్బంది కుటుంబానికి అందజేశారు. సంపత్ త్వరగా కోలుకొని ఎప్పటిలాగా విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని సాంబయ్యపల్లె గ్రామస్తుడైన మండల నరసయ్య అనారోగ్యంతో మరణించగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 25కిలోల బియ్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుక శ్రీనివాస్, బండారి రాజేష్, ఆవుల హరీష్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన మైతాపూర్ బాలుడు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన పొడకంటి రాజు,సుమతల కుమారుడు పొడకంటి కృష్ణ(13)అనే బాలుడు అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి. రామాంజనేయులు తెలిపారు.ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు న్యూ ఢిల్లీ లోని కె.డి జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే 3వ వాకో ఇండియా అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలలో కృష్ణ పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు. కాగా గ్రామస్థాయి నుండి బాలుడు చిన్నతనం నుండే అంతర్జాతీయ స్థాయికి ఎదగడం పట్ల గ్రామస్తులు బాలుడిని అభినందించారు.

# పట్టణంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వినతి.

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణంలోని పలు వీధులలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం ముందు, అలాగే వీరాపూర్ వెళ్లే దారిలో ఫకీర్ కాలనీ వద్ద రోడ్డు వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విన్నవించారు. వీధి దీపాలు లేకపోవడంతో కాలనీవాసులు రాత్రివేళల్లో భయాందోళనలకు గురవుతున్నారని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.అనంతరం మున్సిపల్ మేనేజర్ వెంకట్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల నాయకులు ఎద్దండి దివాకర్ రెడ్డి, మున్ను,భాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్, దాసరి గంగాధర్,కాశనవేణి రాజేష్,పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులకు సన్మానం

**సూర్య చిగురుమామిడి :**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో మండలం లోని 17 గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు. గునుకుల పల్లె గ్రామంలో ఎంపీడీవో మామిడిపల్లి నరసయ్య ఇందుర్తిలో ఎంపీఓ శ్రావణ్ కుమార్ ప్రత్యేక అధికారులుగా పదవి బాధ్యతలు చేపట్టడంతో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ అందే స్వరూప స్వామి మాజీ ఉపసర్పంచు తోట సతీష్ గునుకులపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ కూన పోశయ్య కార్యదర్శులు వెంకటరమణారెడ్డి శ్రావణ్ కుమార్ లతో కలిసి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు

# ఎక్లాస్ పూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఎఫ్అర్ఓ బాధ్యతలు స్వీకరణ

**సూర్య మంథని రూరల్:**



సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ ఆదేశానుసారంగా మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎఫ్ఎస్ఓ సోనీ కిరణ్ గుమ్మునూరు స్పెషల్ ఆఫీసర్ గా, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ రమేష్ సిరిపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా, ఖానాపూర్ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా ఎక్సైజ్ ఎస్సై సాయిరాం బాధ్యతలు స్వీకరించారు.

# గ్రామాలలో ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ....

**సూర్య చిగురుమామిడి...**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, సెక్షన్ 136 (3) కింద గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు చిగురు మామిడి మండలంలోని 17 గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా శుక్రవారం రోజున ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు. గ్రామాల వారిగా బాధ్యతలు చేపట్టిన అధికారులు బొమ్మనపల్లి వినయ్ సాయి, అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ డబ్ల్యు ఎస్) చిగురుమమిడి మామిడిపల్లి నర్సయ్య, ఎంపీడీవో గాగిరెడ్డిపల్లె ఎండి ఖజా మొహియుద్దీన్, న్ రా ప్ రి ం డె ం ట్ గునుకులపల్లె మామిడిపల్లి నర్సయ్య, ఎంపీడీవో ఇందుర్తి పి శ్రావణ్ కుమార్, ఎంపీఓ



కొండాపూర్ శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లంబాడిపల్లె పి శ్రావణ్ కుమార్, ఎంపిఓ మధుమాణిక్యం ఈ నరేందర్, తహసీల్దారు ముల్కనూర్ జమున రాణి, అసిస్టెంట్ రిజిస్టర్ నవాబుపేటఎంపిడిఓ నర్సయ్య ఓగులాపూర్ శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పీచుపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రేకొండ రంజిత్ రెడ్డి, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సీతారాంపూర్ పార్థసారధి డిప్యూటీ తహసీల్దార్ సుందరగిరి ఈ నరేందర్, తహసిల్దార్,ఉల్లంపల్లి రాజశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు రవి బాధ్యతలు చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామా ప్రజలు అధికారులకు స్వాగతం పలికారు.

## బెల్ట్ షాపులపై ఫిర్యాదు..

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలోని ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల ఎదుట విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానిక నాయకుడు దాసరి శివ తెలిపాడు.బెల్ట్ షాపుల నిర్వహణ కారణంగా పాఠశాల విద్యార్థులు, ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అయితే బెల్ట్ షాపుల మూసివేతపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కిరాణా షాపుల ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని దాసరి శివ పేర్కొన్నారు.



## జ్ఞానోదయలో సంస్కృతి క్రీడా కార్యక్రమాలు

**సూర్య, మెట్ పల్లి**

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో బుధవారం సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో జరుగు జ్ఞానోదయ డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు వీడ్కోలు వార్షికోత్సవం పురస్కరించుకొని, కళాశాలలో సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను పన్నెండు టీం లతో ముగింపు కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు మానసిక ఉల్లాసం కోసం సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు ఉంటుందని పన్నెండు టీం లతో వివిధ సంస్కృతిక ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 26కి ముందు నిర్వహించేది కానీ, విద్యార్థులు విద్యార్థినులు కేరళ టూర్ కి వెళ్ళినందుకూ వీడ్కోలు ప్రోగ్రాం లో ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెవి.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాకు వెళ్లిన డిటిఎఫ్ టీచర్లు

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న జాతీయ విద్యావిధానాన్ని నిరసిస్తూ దేశరాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద అఖిల భారత విద్యా హక్కు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు రైలులో వెళ్లారు. ఈ ధర్నా కోసం జిల్లా నుండి 46 మంది తరలి వెళ్లారు. వీరిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. రఘు శంకర్ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపతి, జిల్లా కార్యదర్శి ఎబూసి శ్రీనివాస్, రాంకిరణ్, రామ్ మోహన్, సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గావ్ చలో,బస్తీ చలో నీ విజయవంతం చేయాలి

**సూర్య, మెట్ పల్లి:**



గావ్ చలో బస్తీ చేలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణంలోనీ వాసవి గార్డెన్ లో బిజెపి కార్యకర్తల భూత్ కమిటీ సభ్యులతో శుక్రవారము సమావేశం నిర్వహించారు. ఈ సమావేశన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అధ్యక్షతనా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమం, మహిళా సాధికారత, భద్రత, విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పరచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, సీనియర్ నాయకులు డాక్టర్ రఘు, సుంకేట విజయ్, రమేష్ యాదవ్,గంగనరసయ్య, కొయ్యల లక్ష్మణ్,కలికోట శ్రీకాంత్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, సోమిరెడ్డి సునీత, వరలక్ష్మి, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, జుంగుల అనిల్ గౌడ్, కాదస్తు శ్రీనివాస్,రాజయ్య భీమనాతి విజయ్, కలాలి రాజిరెడ్డి, సాయి, ప్రసాద్, భాస్కర్, తిరుమల్,అరిగేల రాకేష్, దత్తు లింగమూర్తి, ఎస్.ఉమేష్, మార్గం మారుతి, నాయకులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి తహసిల్దార్ కి వీఆర్ఏ వారసుల వినతి

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మెట్ పల్లి తహసిల్దార్ కి వీఆర్ఏల వారసులు తమని రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారము వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 81,85 మరియు 98 జీవో ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులు 3797 మంది వారి చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ మరియు అటెండర్ క్యాడర్ వంటి నిర్ణయించిన జీవోల ప్రకారం గత సంవత్సరం జూలై నెల 24 తారీకు రోజునా జీవో జారీ చేసినట్లు తెలిపారు. జీవో జారీ చేసి నేటికీ ఆరు నెలలు గడుస్తున్న నియామక పత్రాలను అందలేదని తమ ఆవేదన వ్యక్తపరిచారు. గత ఆరు నెలలుగా బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నామని, ఇకనైనా తమపై దయవుంచి ఉత్తర్వులను జారీ చేయాలని ఎమ్మార్వో ఆకుల శేఖర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు నిర్ణయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించామని తెలిపారు. మా వయసు పైబడిన సందర్భంగా ఇచ్చిన జీవో ప్రకారం తమ వారసులకు వారి అర్హతలను బట్టి బాధ్యతలను అప్పగించాలని ఎమ్మార్వో ని కోరారు.

## ఎన్.వై.కే.ఎస్ ఉమ్మడి జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబర్ గా రంజిత్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడ్వైసరీ బోర్డు మెంబర్ గా పట్టణానికి చెందినా ఆర్మూర్ రంజిత్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ యూత్ అఫ్ఫైర్స్ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం రంజిత్ తన ఉత్తర్వులకు సహకరించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మరియు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, కన్వీనర్ సుఖేందర్ గౌడ్, %జీచీ% సునీత – వెంకట్, దొనికెల నవీన్ లకి ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సర్పంచి కి పాలకవర్గంకు ఆత్మీయ వీడ్కోలు...

**సూర్య చిగురు మామిడి..**

మండలంలోని ముది మాణిక్యం గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ముదిమాణిక్యం గ్రామాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకువెళ్లిన సర్పంచ్ గా జక్కుల రవి ఉపసర్పంచ్ ముంజ శిరీష ప్రకాష్ గౌడ్, పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గురువారం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొయిని రమేష్ ఆధ్వర్యంలో పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాలకవర్గం చేసిన సేవలు ఆనందనీయకం అని అన్నారు. వివిధ పార్టీల నాయకులు గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు పూల మాలలు, శాలువాలతో సర్పంచ్, పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు బొంగోని శ్రీనివాస్, ముంజ వెంకన్న,జక్కుల బాబు, దుస్సా మోహన్దాస్, జక్కుల స్వామి, పైడిపల్లి శ్రీనివాస్, చీల చంద్రారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పశ్చిమట్ల జగన్, ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్, ఆశా వర్కర్లు పుష్ప ,సునీత, గ్రామ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని అక్షిత కుటుంబాన్ని పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మాడంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని అక్షిత ఇటీవల కొత్తపల్లి మండలం చింతకుంట గురుకుల కళాశాలలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డియువజన మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బిసి సెల్ అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి ఎస్టీ సెల్ అధ్యక్షులు సుల్తాన్ సుదర్శన్ నాయకులు హరినాథ్ శ్రీ కోటి శ్రీకాంత్ నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు

## అప్పారావుపేటలో ప్రత్యేక అధికారి గా భాధ్యతలు చేపట్టిన ఎంపిడివో పద్మజ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని అప్పారావుపేట గ్రామం లో ఎంపిడివో పద్మజ శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గా భాధ్యతలు చేపట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాలం ముగియడం తో రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానాల్లో ప్రత్యేక అధికారులను నియమించింది. దీంట్లో భాగంగా అప్పారావుపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గా ఎంపిడివో పద్మజ నియామకం కావడం తో భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అప్పారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.మండలం లోని పలు గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా నియామకం అయినా వారు భాధ్యతలు చేపట్టారు.

## నవోదయ 9,11వ తరగతిలో ఖాళీలకు ప్రవేశ పరీక్ష

**సూర్య, చొప్పదండి**

జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి లో 9వ, 11వ తరగతి లో పరిమిత సీట్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి మంగతాయారు తెలిపారు. 9వ తరగతి లో పరిమిత సీట్లకై జరుగు ప్రవేశ పరీక్షకు గాను 1745 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 11వ తరగతిలో ప్రవేశానికి 1144 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ కరీంనగర్ పట్టణంలో 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ కూడా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.నవోదయ జిఓవి.ఇన్ వెబ్ సైటు నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు. హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవడంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఈ క్రింది నంబర్లను 9490 395216, 996795402, 98851027 సంప్రదించగలరని ఈ అవకాశాన్ని అభ్యర్థుల oదరూ వినియోగించుకోగలరని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# గంజాయి సరఫరా, వినియోగించే వారిపై కఠిన చర్యలు..

### - జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టండి..- వివిధ శాఖ సమన్వయంతో మత్తు పదార్థాల కట్టడి..

### - కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**55 సూర్య జగిత్యాల ప్రతినిధి:**

యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రాథమిక స్థాయిలోనే నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని యువత డ్రగ్స్ బారిన పడకుండా అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యంతో ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతీ పాఠశాల, కళాశాలల్లో అంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం పై ఉక్కుపాదం మోపాలని, సంబంధిత శాఖల అధికారులు తక్షణ తనిఖీలు చేపట్టాలని, గంజాయి సరఫరా, వినియోగించే వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. మత్తు పదార్థాలతో తయారు చేసిన చాక్లెట్స్ చిన్నారులు తినడం వంటి వార్తలు రావడం జరిగిందని, అలాంటి వాటిని గుర్తించాలని, పోలీసు, సంభందిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలని, మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వ్యాపార సంస్థలు, రవాణా ప్రాంతాలను తనిఖలు చేపట్టాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ని విద్యార్థుల ప్రవర్తనలను పరిశీలించాలని అన్నారు. జిల్లాల సరిహద్దు గల ప్రాంతాలలో ఎక్కువ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలైన ఆదిలాబాద్, నిర్మల్, ఉట్నూర్, ఇంద్రవెల్లి వంటి ప్రాంతాల నుండి వచ్చే ఆస్కారం ఉంతుందని సంచారం ఉందని తెలిపారు. వివిధ మార్గాలు, పెద్ద వాహనాల్లో రవాణా చేసే అవకాశం ఉందని, వాటిని నిశిత పరిశీలన చేయాలని అన్నారు. వినియోగదారులను పట్టుకుంటే, సరఫరా దారులు తెలుస్తుందని అన్నారు. కొద్ది మోతాదులో మొదట తీసుకొని వాటికి బానిసలుగా మారడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్, రవాణా, వ్యవసాయం, అటవీ శాఖ, తదితర డిపార్ట్మెంట్ ల అధికారులు సమిష్టిగా రైడింగ్ చేయాలని అన్నారు. అందరి సహకారంతోనే కంట్రోల్ చేయాలని కోరారు. అంతకుముందు వివిధ స?ల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డిఎస్పీ వెంకటేశ్వర రావు, ఆర్డీఓ లు రాజేశ్వర్, మధు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.







## వేసవికాలంలో ప్రణాళిక బద్ధంగా తాగునీటి సరఫరా..

### - అడిషనల్ కలెక్టర్ దివాకర

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలతో నీటిని ఇంటింటికీ సరఫరా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. శుక్రవారం రోజున %×ణూజ% లోని సమావేశ మందిరంలో నీటి సరఫరా, మిషన్ భగీరథ, మండల పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎండా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీరు నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. సమస్యలు వచ్చినపుడు సంబంధిత మిషన్ భగీరథ అధికారులను సంప్రదించాలని,నీటి సరఫరా లో ఇబ్బందులను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దెవరాజ్, ఎంపిఓ లు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లాకు చేరుకున్న మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, బి.ఎస్.లత లు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను ఆ%శీ%దించారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ నరసింహ మూర్తి, ఆలయ ఈఓ శ్రీనివాస్ , తహశీల్దార్ , వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జనవరి 31 నుండి సర్పంచుల పదవీకాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలనకు తెరలేపింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, జిల్లా అధికారుల సమన్వయంతో మండల పరిధిలో విధులు నిర్వహించే గెజిటెడ్ అధికారులను గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. వీణవంక మండలంలోని 26 గ్రామాలకు 13 మంది గెజిటెడ్ ఆఫీసర్లు, ఇద్దరు మాత్రమే నాన్ గెజిటెడ్ ఆఫీసర్లు గా నియమించబడ్డారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో ఎంపీడీవో శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు సన్మానించారు.

## సహృదయతను చాటుకున్న పోలీసులు

**సూర్య, హుజురాబాద్**

తమతో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేసుకున్న హోంగార్డు సంపత్ కు తమ వంతు సహాయకంగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి పోలీసులు తమ సహృదయతను చాటుకున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డ్ గా పనిచేస్తున్న సంపత్ ఇటీవల ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ నుంచి కింద పడగా అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి పోలీసులు, హోంగార్డులు దగ్గరి నుండి ఆసుపత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ కు తరలించారు. కాగా అతని తలకు సర్జరీ జరిగినందున హుజురాబాద్ డివిజన్ లోని ఏసిపి, సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది కలిసి 50,000 రూపాయలు జమ చేశారు. ఈ డబ్బు ను శుక్రవారం ఏసిపి హుజురాబాద్ జీవన్ రెడ్డి, హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ , ఎస్ఐ రాజు, సిబ్బంది కుటుంబానికి అందజేశారు. సంపత్ త్వరగా కోలుకొని ఎప్పటిలాగా విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

## సెంటినరీ కాలనీ లో విజయవంతంగా ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ 100 కనెక్షన్స్

### -ముఖ్య అతిధిగా ఎయిర్ టెల్ బిడిఎం మహేందర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గత నెల జనవరి లో ఎయిర్ టెల్ ఎక్స్ ట్రీమ్ ఫైబర్ ను ఘనంగా ఎయిర్ టెల్ టెక్నికల్ హెడ్ సుధీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అతి తక్కువ రోజులలో ఎయిర్ టెల్ ఎక్స్ ట్రీమ్ ఫైబర్ 100 కనెక్షన్స్ ని చేరడం తో తెలంగాణ చౌరస్తాలో ఎయిర్ టెల్ బిడిఎం సంధ్య వేణి మహేందర్ కేక్ ని కట్ చేశారు. మహేందర్ మాట్లాడుతూ అతి తక్కువ రోజులలో 100 కనెక్షన్స్ కి చేరుకోవడం చాల సంతోషకరమని అన్నారు. ఈ సేవలను సెంటినరీ కాలనీ వాసులు వినియోగించుకోవాలని ఫ్రాంచైజీ భాగస్వాములు మ్యాదరవేణి కుమార్ యాదవ్, ఎండీ గౌస్ బాబా కోరారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన మైతాపూర్ బాలుడు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన పొడకంటి రాజు,సుమతల కుమారుడు పొడకంటి కృష్ణ(13)అనే బాలుడు అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి. రామాంజనేయులు తెలిపారు.ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు న్యూ ఢిల్లీ లోని కె.డి జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే 3వ వాకో ఇండియా అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలలో కృష్ణ పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు. కాగా గ్రామస్థాయి నుండి బాలుడు చిన్నతనం నుండే అంతర్జాతీయ స్థాయికి ఎదగడం పట్ల గ్రామస్తులు బాలుడిని అభినందించారు.

## పట్టణంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వినతి.

**సూర్య, రాయికల్**

రాయికల్ మున్సిపల్ పట్టణంలోని పలు వీధులలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం ముందు, అలాగే వీరాపూర్ వెళ్లే దారిలో ఫకీర్ కాలనీ వద్ద రోడ్డు వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విన్నవించారు. వీధి దీపాలు లేకపోవడంతో కాలనీవాసులు రాత్రివేళల్లో భయాందోళనలకు గురవుతున్నారని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.అనంతరం మున్సిపల్ మేనేజర్ వెంకట్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల నాయకులు ఎద్దండి దివాకర్ రెడ్డి, మున్ను,భాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్, దాసరి గంగాధర్,కాశనవేణి రాజేష్,పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులకు సన్మానం

**సూర్య చిగురుమామిడి :**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో మండలం లోని 17 గ్రామాలలో ప్రత్యేక అధికారు లుగా శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు. గునుకుల పల్లె గ్రామంలో ఎంపీడీవో మామిడిపల్లి నరసయ్య ఇందుర్తిలో ఎంపీఓ శ్రావణ్ కుమార్ ప్రత్యేక అధికారులుగా పదవి బాధ్యతలు చేపట్టడంతో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ అందె స్వరూప స్వామి మాజీ ఉపసర్పంచు తోట సతీష్ గునుకులపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ కూన పోశయ్య కార్యదర్శులు వెంకటరమణారెడ్డి శ్రావణ్ కుమార్ లతో కలిసి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు

## విద్యా రత్న అవార్డుకు ఎంపికైన శ్రీ పురం వెంకట మాధవరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ (జేసిఐ) అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా రామగుండం మండలం న్యూ మారేడుపాక లోని శాతవాహన విద్యా సంస్థల వ్యవస్థాపకులు వెంకట మాధవరావు గత 40 సంవత్సరాలుగా విద్యా రంగంలో ఉంటు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దినందుకు గాను వీరిని ఔట్ స్టాండింగ్ విద్యా రత్న అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా అవార్డు కో ఆర్డినేటర్ భూపెల్లి జ్యోతి తెలిపారు. ఈ అవార్డును మంచిర్యాల లో ఈ నెల 4 వ తేదీ నాడు మంచిర్యాల జిల్లా జేసిఐ అధ్యక్షులు జేసి అరుముల్ల రాజు చేతుల మీదుగా అందచేయటం జరుగుతుందని తెలిపారు.